ప్రజాశక్తి

శనివారం 03 ఆగస్టు 2024 | 5 | కర్నూలు

కర్నూలు -అమరావతి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేస్తున్న

గుత్తేదారునిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నుండి అమరావతి వరకు నేషనల్ హైవే రోడ్ నిర్మాణం చేస్తున్న గుతేదారుని పై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శవర్గ సభ్యులు ప్రభాకర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, జి.రామకృష్ణ నారాయణ లు డిమాండ్ చేశారు. సిపిఎం ప్రతినిధి బృందం హంద్రీనీవా కాల్వలో వేసిన మట్టిని పరిశీలించింది. నేషనల్ హైవే కాంట్రాక్టర్ తన అధికార పలుకుబడిని ఉపయోగించుకొని ఇరిగేషన్ అధికారులకు చెప్పకుండానే కాల్వలో మట్టిని వేయడం, ఉన్న పాత బ్రిడ్జిని కూల్చడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. గత వారం రోజుల నుండి అన్ని పత్రికల్లో మీడియాలో కథనాల రూపంలో వచ్చిన తర్వాత ఈరోజు హడావిడిగా మట్టిని తొలగించే కార్యక్రమం చేపట్టారని వారు తెలిపారు. ఒకవైపు కృష్ణ తుంగభద్ర నదులు పొంగిపొర్లి లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా సముద్రం పాలవుతుంటే వర్షాలు లేక సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న అనంతపురం సత్యసాయి కర్నూలు జిల్లా రైతాంగ గోడు వినే నాచుడే లేడని వారు ఘాటుగా విమర్శించారు. వృధాగా పోతున్న నీళ్లను హంద్రీనీవా ద్వారా కర్నూలు జిల్లాలోని అన్ని చెరువులను నింపడానికి అవకాశం ఉన్నా , అనంతపురం ప్రాంతానికి నీళ్లు అందించే అవకాశం ఉన్నా హంద్రీనీవాకు నీళ్లు వదలకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గురువారం ఇరిగేషన్ అధికారులు మల్యాల దగ్గర రెండు పంపులను ఆన్ చేసి అర్ధగంట తర్వాత మళ్లీ వాటిని బంద్ చేయడం అంటేనే ప్రజలను నీళ్లు వదులుతున్నామని మభ్యపెట్టే కార్యక్రమం తప్ప వేరేది కాదని అన్నారు. ప్రస్తుతం కాలువలో వేసిన పైపులు అంత నాణ్యత లేకుండా హడావిడిగా వేస్తున్నారని తెలిపారు. ఒకవైపు నేషనల్ హైవే కొరకు రైతులు తమ భూములు రూ.కోట్ల పలుకుతున్నప్పటికీ కారు చౌకగా ఇచ్చిన వారికి మాత్రం ప్రయోజనం జరగడంలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని హంద్రీనీవా కాల్వకు అన్ని పంపులు ఆన్ చేసి నీళ్లు వదలాలని, కర్నూలు జిల్లాలో ఉన్న చెరువులు నింపాలన్నారు. కాల్వకు నీళ్లు వదలడానికి ఆటంకం కల్పించిన నేషనల్ హైవే కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాఘవేంద్ర, మత్తుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పెండింగ్ జీతాలు ఇప్పించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో పనిచేసే స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల ఆకలి బాధలను అర్థం చేసుకొని 7 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 7నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరుతూ సిఐటియు సిటీ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ వారి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఆయన డిసిఎల్ కు క్లాప్ డ్రైవర్ల సమస్యలను వివరిస్తూ కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు ఏడు నెలలుగా జీతాలు జీతాలు పెండింగు ఉండటం వలన కార్మికుల కుటుంబాల గడవక చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ :18500 జీతం ఇఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చేయకుండా ఏజెన్సీలు కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు. గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్‌తో తమరు జోక్యం చేసుకొవడం వలన కొంత పెండింగ్ జీతాలు ఇచ్చి ఇప్పటినుండి జీతాల బాధ్యత నాదేనని కమిషనర్ ఒప్పుకుని పని చేయించుకుని కార్మికులను మోసం చేశారని తెలిపారు. 7 నెలలు పూర్తయినా జీతాలు ఇవ్వకుండా కార్మికులను భయపెడుతూ పని చేయించుకుంటున్నారు తప్ప ఆ కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని మాత్రం ఆలోచన చేయడం లేదన్నారు. కార్మికులకు తమరు చొరువ తీసుకొని కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి, అగ్రిమెంట్ ప్రకారం రూ.24 వేల జీతాన్ని ఇప్పించి, ఈ ఎస్ఐ,పిఎఫ్, పని భద్రత కల్పించి కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షాన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని తెలిపారు. ఆయన స్పందించి ఏజెన్సీ వారితో మాట్లాడి జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు విజయరామాంజనేయులు

విమానాలు నైట్ ల్యాండింగ్‌కు ప్రతిపాదనలు

- జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో రన్‌వే ఎక్స్‌టెన్షన్, విమానాలు రాత్రి సమయంలో ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్ వేలో కల్పించాల్సిన సౌకర్యాలు, కావలసిన నిధుల వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎయిర్పోర్ట్ డైరక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం ఓర్వకల్ ఎయిర్‌పోర్టులోని డైరెక్టర్ ఛాంబర్‌లో రన్‌వే ఎక్స్‌టెన్షన్, నైట్ ల్యాండింగ్, ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అంశాల పై ఎయిర్పోర్ట్ డైరెక్టర్ తో, ఇండస్ట్రియల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ అంశంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.. సంబంధించిన మ్యాప్‌ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలిస్తూ అందుకు సంబంధించిన వివరాలను జోనల్ మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్లు ఏర్పాటు, భూసేకరణపై అధికారులతో చర్చించారు. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎయిర్‌పోర్ట్ డైరక్టర్ విద్యాసాగర్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, ఓర్వకల్లు తహశీల్దార్ వెంకటరమణ, ఎంపిడిఒ మల్లీశ్వరి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

జిజిహెచ్‌ను అక్రమాలకు అడ్డాగా మార్చిన

సెక్యూరిటీ ఎస్ఒపై చర్యలు తీసుకోవాలి

- లైంగిక వేధింపులకు పాల్పడిన ఎస్ఐలను అరెస్టు చేయాలి - సిఐటియు నగర నాయకులు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్రిమినల్ కేసులు ఉన్న కొంత మందిని ప్రోత్సహిస్తూ వారిని గ్రూపులుగా ఏర్పాటు చేసి కలెక్టర్, సూపరింటెండెంట్‌ల ఆదేశాలను లెక్కచేయని భద్రతకోసం ఏర్పాటు చేసిన ఏజెన్సీ ఎస్ఒ సర్వేశ్వరయ్య పై చర్యలు తీసుకోవాలని జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె.రామకృష్ణ అధ్యక్షతన సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు మైమూద్, సిఐటియు నగర నాయకులు కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు సమస్యలను సూపరింటెండెన్ కు వివరిస్తూ చాలా యేళ్లుగా పని చేస్తున్న మహిళా సెక్యూరిటీ గార్డ్స్ ను లైంగికంగా వేధించిన ఫిరోజ్ ఖాన్ రవితేజలపై కేసు రిజిస్టర్ అయినా వారిపై ఏజెన్సీ వారు చర్యలు తీసుకోకుండా బాధితురాలపై చర్యలు తీసుకొని ఆమె ఉద్యోగాన్ని ఊడదీశారని తెలిపారు. అంతటితో ఆగకుండా ఇంకా కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్‌ను ఆమెకు సపోర్ట్‌గా ఉన్నారని దురుద్దేశంతో తొలగించినందున బాధితులు సిఐటియు సహకారంతో కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ వారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఏజెన్సీ ఎస్ఐలపై ఒక విచారణ కమిటీ చేత విచారణ చేయమని సూపరింటెండెంట్‌కు విషయాన్ని తెలియజేసి నందున ఎంక్వయిరీ కమిటీ పూర్తయ్యేంతవరకు ఏజెన్సీ ఎస్ఐలైన ఫిరోజ్ ఖాన్, రవితేజలను డ్యూటీకి తీసుకోవద్దని ఏజెన్సీ ఎస్ఒ సర్వేశ్వరయ్యకు సూపరింటెండెంట్ ఆర్డర్ పాస్ చేసినా పట్టించుకోలేదన్నారు. ఎవరైతే ముద్దాయిలుగా ఉండి వేధింపులకు పాల్పడ్డారో వారి ద్వారా లాభాలు పొందుతూ వారికి డ్యూటీలో కొనసాగించారన్నారు.

జిల్లా అధికారుల మాటకు విలువ లేకుండా కొంతమందిని ముద్దాయికి సపోర్టుగా మార్చి సంబంధించిన అధికారులను, బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ రకంగా ఏజెన్సీ ఎస్ఒ చేయడం వల్ల కార్మికుల మధ్యన ముఠా తగాదాలు ఏర్పడే పరిస్థితి కూడా ఉందనితెలిపారు. ఇట్లాంటి దుర్మార్గపు ఆలోచన ఉన్న ఎస్ఒను వెంటనే డ్యూటీ నుండి తొలగించి ముద్దాయిలపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన స్పందిస్తూ విచారణ పూర్తి అయ్యేంతవరకు ఏజెన్సీ ఎస్ఐలకు డ్యూటీ తీసుకోబోమని త్వరగా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిందితులతో కోడుమూరు సిఐ, సి.బెళగల్, గూడూరు ఎస్ఐలు

తెలంగాణ వాసి హత్యకేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-సి బెళగల్

తెలంగాణ రాష్ట్రం రాజోలి మండలం పెద్ద ధన్వాడ వాసి శేషి రెడ్డి గత నెల 29 న ఆంధ్ర రాష్ట్రం సుంకేసుల వద్ద అనుమానాస్పదంగా మృతి చెందారు. సి బెళగల్ ఎస్ఐ తిమ్మారెడ్డి, గూడూరు ఎస్ఐ హనుమంతయ్య లు కేసును చేధించి శుక్రవారం అరెస్టు చేశారు. ఇందులో ఆస్తి తగాదాలు కారణమని ముద్దాయి -1 నాగిరెడ్డి, 2 గా మహేష్, 3 గా పెద్ద శేషి రెడ్డి పరారిలో ఉన్నారని, 4గా తిమ్మారెడ్డి, 5 గా బోయ జనార్దన్‌లను అదుపులోకి తీసుకోని కోడుమూరు సిఐ మన్సూరుద్దీన్ సమక్షంలో హాజరు పరిచారు. నేడు రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఇఒపిఆర్‌డి

ప్రజాశక్తి- సి బెళగల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇఒపిఆర్‌డి సందీప్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో పరిశీలన చేపట్టి అవగాహన కల్పించి పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. చెత్త చెదారం, మురుగు ఉన్న చోట నివారణ మందులు పిచికారీ చేయించారు.అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తాం

ఓర్వకల్లు తహశీల్దార్ వెంకటరమణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ వెంకటరమణ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం ఓర్వకల్లు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గా వెంకటరమణ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. రెవిన్యూ సిబ్బంది కూడా అలసత్వం వీడి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు ఆయనకు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్ సేఫ్టీ సబ్ కమిటీ సమావేశంలో అధికారులు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

నగరంలో ట్రాఫిక్ రద్దీ, రోడ్డుకు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. శుక్రవారం నగరపాలక కౌన్సిల్ హాలులో ట్రాఫిక్ సిఐ గౌతమి రెడ్డి, నగరపాలక పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి రోడ్డు సేఫ్టీ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. గత నెల 25న జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించారు. వాటి అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, కలిగే ఆటంకాలకు పరిష్కారాలపై చర్చించారు. అలాగే మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, మద్దూర్ నగర్ నుండి సి.క్యాంపు వరకు రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ రూపకల్పన, చెక్‌పోస్ట్ నుండి నందికొట్కూరు రోడ్డుకు నగర సరిహద్దు వరకు రోడ్డు విస్తరణకు మార్కింగ్, ఫుట్ పాత్‌లపై తోపుడు బండ్ల తొలగింపు, వారి కోసం జోన్ల ఏర్పాటు, నిర్మాణాలు జరుగుతున్న చోటు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు గుర్తించేలా బారియర్స్ ఏర్పాటు, 9 బస్‌షెల్టర్ల నిర్మాణం, సిసి కెమెరాలు ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరో పుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక తయారు అంశాలపైనా చర్చించి, వాటి అమలుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ పివి. రామలింగేశ్వర్ సంబంధింత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఇలు షాకీర్, శేషసాయి, డిసిపి సంధ్య, ఎసిపి మంజులత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ రామలింగేశ్వర్ , వేదికపై ట్రాఫిక్ సిఐ గౌతమి

సామాజిక మాధ్యమాల లింకులతో జాగ్రత్త

క్లిక్ చేస్తే ఖాతాలు ఖాళీ- ఆశపడి మోసపోవద్దు - ఎస్‌పి బిందు మాధవ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సామాజిక మాధ్యమాల్లో వచ్చే అన్ని లింకులను నమ్మి క్లిక్ చేసి మోసపోవద్దని కర్నూలు జిల్లా ఎస్‌పి జి బిందు మాధవ్ అన్నారు. శనివారం ఆయన సైబర్ నేరాల పట్ల అవగాహన కోసం ప్రకటన ద్వారా పత్రికలకు విడుదల చేశారు. అందుకు సంబంధించి ఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం... సామాజిక మాధ్యమాలైన టెలిగ్రామ్, వాట్సాప్ వంటి వాటి ద్వారా వచ్చే వివిధ లింక్స్ నమ్మి వాటిలో డబ్బులు ఇన్వెస్ట్ చేస్తున్నారా ! అయితే మీరు సైబర్ నేరగాళ్ల వలలో పడే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఎందుకంటే ఇటీవలే కాలం లో సైబర్ నేరగాళ్లు ఇలా పలు రకాల ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ లింక్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి లింక్స్ నందు వివిధ లెవెల్స్‌ను ఉంచుతారు. ఈ లెవెల్ లు యూ ట్యూబ్ వీడియోను లైక్ చేయడం, షేర్ చేయడం, వంటివి కావచ్చు, లేక ఒక సినిమా కు రివ్యూ ఇవ్వటం కావచ్చు, లేక ఫ్లయిట్ టికెట్స్‌కు సంబంధించినవి కావచ్చు. ఈ లింకు నందు మొదటగా మీరు రూ.వంద ఇన్వెస్ట్ చేస్తే మీకు రూ.120 వస్తుంది. మీకు డబ్బులు వస్తున్నాయి అని భ్రమింప చేసి మీరు ఇంకా ఎక్కువ డబ్బులు ఇన్వెస్ట్ చేసేలా చేస్తారు. మీరు పెట్టిన డబ్బు వందలలో ఉన్నప్పుడు మీకు రిటర్న్లు వస్తాయి. మీరు ఇంకా ఎక్కువ డబ్బును ఆర్జించడం కోసం ఈ లింకు నందు వివిధ లెవెల్స్‌ను కంప్లీట్ చేసిన తర్వాతే వస్తాయి అన్న షరతు, మీరు ఆ లింకు నందు ఇన్వెస్ట్ చేసిన తర్వాతే మీకు తెలుస్తుంది. ఇలా మీరు లెవెల్ 1 ను కంప్లీట్ చేసిన తర్వాత లెవెల్ 2 ఓపెన్ అవుతుంది. ఈ లెవెల్ 2 లో ముందుకు వెళ్లాలంటే మీరు మరి కొంత అమౌంట్‌ను ఇన్వెస్ట్ చేయాలని చెబుతోంది. మీరు ఆ విషయాన్ని నమ్మి, మీరు మళ్ళీ డబ్బును ఇన్వెస్ట్ చేస్తారు. మీరు మీ యొక్క డబ్బును విత్‌డ్రా కోసం పెట్టగా మీరు ఆ లెవెల్‌ను పూర్తి చేస్తే తప్ప మీకు మీ డబ్బు రాదని లింకులో వివరణ ఉంటుంది. ఇలా పలు లెవెల్స్‌లో మీ డబ్బు ఇన్వెస్ట్ చేసి ఆ లెవల్‌ను పూర్తి చేసినా మీ డబ్బులు విత్‌డ్రా చేసుకోవడానికి రావు, విత్‌డ్రా కోసం మీరు ఎన్ని రకాలుగా ప్రయత్నించిన మీ డబ్బులు రాక పోయే సరికి మీరు మోస పోయాం అన్న విషయం మీకు అర్థం అవుతుంది. ఈ విధంగా సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఇన్వెస్ట్ మెంట్ లింక్స్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారు. ఉదాహరణకు ఈ విధంగా ఇన్వెస్ట్‌మెంట్ లింక్స్ ద్వారా కర్నూల్ నగరం లోని ఎన్ఆర్ పేటకు చెందిన వ్యక్తి మోసపోయి పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ విధంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ ద్వారా మోస పోయిన కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఇటువంటి ఇన్వెస్ట్‌మెంట్లను నమ్మకండి, ఆప్స్‌లో డబ్బులు ఇన్వెస్ట్ చేయకండి. మీకు తెలియని , అవసరం లేని సామాజిక మాధ్యమాలలో వచ్చే లింకులను క్లిక్ చేయకండి. మీరు ఎవరైనా ఈ విధంగా నష్ట పోయినట్లయితే మీకు దగ్గర లోని పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ మిత్ర నెంబర్- 9121211100/ 1930 కు కాల్ చేయండి లేదా cyber-crime.gov.in నందు ఫిర్యాదు చేయాలని కోరారు.

సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఎస్‌సి రిజర్వేషన్ ఎబిసిడిల వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు సంతోషదాయకమని పలువురు న్యాయవాదులు అన్నారు. ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సోమవారం పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి సీనియర్ న్యాయ వాదులు, దేవపాల్, చంద్రుడు, డేనియల్ రామకృష్ణ, రవి కుమార్, ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ మాదిగలకు మాలలకు, రెల్లి మొదలైన వర్గానికి సమానం గా, అన్ని రంగాల్లో అవకాశాలు వస్తాయని మందకృష్ణ అలుపెరుగనిపోరాటం చేసారని అన్నారు. అంబేద్కర్ ఆశయం నెరవేరు తుందన్నారు. క్రిమిలేయర్ పద్ధతి రావాలని, దీని ద్వారా ప్రతి ఎస్‌సి కుటుంబానికి న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. మహేష్ హుస్సేన్, రాజేష్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు, అనంతరం మిఠాయిలు పంచారు.

సంబరాలు చేసుకుంటున్న న్యాయవాదులు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునేప్ప మాట్లాడుతూ 2013 వ సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్ సమస్యకు సంబంధించి ప్రస్తుతం అవుట్ సోర్సింగ్ డ్రైవర్లుగా లోడర్లుగా పనిచేస్తున్న కార్మికుల వేతనాలను చెల్లించి ఒకే దఫాలో రూ.18000 వేలు, పిఎఫ్ కింద వక్రీకరించడం మున్సిపల్ అధికారులకు సబబు కాదన్నారు. నాలుగు విడుదలగా రికవరీ చేయాలని మున్సిపల్ అనధికారులకు విజ్ఞప్తి చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 2024 సమ్మె కాలపు వేతనాలను తక్షణమే చెల్లించాలన్నారు. యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలు వెంటనే ఇవ్వాలన్నారు. పనిముట్లు సమస్యలను పరిష్కరించాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొన్న మున్సిపల్ కార్మికులకు ఎన్నికలకు బత్యం తక్షణమే చెల్లించాలన్నారు. రెగ్యులర్ కార్మికులకు సంబంధించి పెండింగ్ స్టిచ్చింగ్ చార్జీలు 2024-2025 ఆర్థిక సంవత్సర బకాయిలు ఇవ్వాలన్నారు. కొబ్బరినూనె, సబ్బులు ,చెప్పులు, ఇప్పించాలన్నారు. హెల్త్ కార్డులు, ఎపి జిఎల్ఐ బ్రాండ్లు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆదివారం ఆనందంగా ఆడబిడ్డలతో గడపకుండా ఆదివారంను సెలవు దినంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం. మద్దిలేటి, ఔట్సోర్సింగ్ సంఘం నాయకులు సవారి, నాగేంద్ర ,మాణిక్యం పాల్గొన్నారు.

చిన్నహోతూరు దగ్గర బొలేరో వాహనం బోల్తా

- ఒకరు మృతి - ఆరుగురికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని చిన్నహోతూరు గ్రామ సమీపంలో బొలేరో వాహనం బోల్తా పడి వెంకటేశ్వర్ రెడ్డి (65) అనే వ్యక్తి మృతి చెందారు. సిఐ హనుమంతప్ప వివరాల మేరకు.... శుక్రవారం నంద్యాల జిల్లా గోస్పాడు మండలం నెహ్రూ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డితో పాటు మరో ఆరుగురు బళ్లారి జిల్లా కంప్లి దగ్గర మరెమ్మ క్యాంపులో బంధువులు చనిపోవడంతో అంత్యక్రియల నిమిత్తం బయల్దేరారు. చిన్నహోతూరు గ్రామం దగ్గర ఏపి 39 ఎయు 0363 నెంబర్ గల బొలెరో వాహనం బ్యాక్ టైరు పగిలి పక్కనే ఉన్న పొలంలోకి బోల్తా పడింది. వెంకటేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడే పొలంలో ఉన్న కుక్క కూడా మృతి చెందింది. మరో ఆరుగురు మేకల శివ నాగిరెడ్డి, ద్వారం కొండారెడ్డి, ద్వారం మహేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాన్ని 108 వాహనంలో ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు.

బోల్తా పడిన బొలేరో వాహనం

మెనూ ప్రకారం భోజనం అందజేయాలి

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందజేయాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. మండలంలోని గణేకల్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు వివిధ కారణాలతో అందడం లేదని తెలుసుకొని శుక్రవారం గణేకల్ గ్రామాన్ని సందర్శించారు. సంబంధిత అధికారులతో సమీక్షించి, కారణాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందజేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా పుస్తకాలు, బ్యాగులు, షూస్, సాక్స్, యూనిఫామ్ అందజేశారా అని సబ్ కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించి, డిజిటల్ క్లాసుల గురించి అడిగి తెలుసుకున్నారు.

పౌరసరఫరాల వాహనం తనిఖీ

రేషన్ కార్డుదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆదేశించారు. మండలంలోని గణేకల్ గ్రామంలో ఎండియు వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ సక్రమంగా ఇస్తున్నారా లేదా, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువగా తీసుకుంటున్నారా అనే విషయాలపై అక్కడ వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జీ తహశీల్దార్ రుద్ర గౌడ్, ఎంపిడిఒ విజయ్ శేఖర్ రావు పాల్గొన్నారు.

మెనూ పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

బిల్లేకల్లులో ఇరు గ్రూపుల దాడి

- సిఐ హనుమంతప్ప, కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బిల్లేకల్లు గ్రామంలో దినసరి కూరగాయల మార్కెట్ రోజులాగే శుక్రవారం సవాలు పెట్టారు. సవాలు పాడుతున్న వ్యక్తి వైసిపి నాయకులు వెంకటేష్ వైసిపి నాయకులకు సంబంధించిన కూరగాయలను రూ.450కు, టిడిపి నాయకులకు సంబంధించిన కూరగాయలు రూ.250, రూ.300లకు పాడడంతో గొడవ మొదలైంది. 'వాళ్లవి ఎందుకు ఎక్కువ పడతావు. మావి ఎందుకు తక్కువ పడతావు' అని టిడిపి నాయకులు ఈడిగ సామాజిక వర్గానికి చెందిన గంగాధర్, వీరేంద్రలు ప్రశ్నించారు. గురువారం రాత్రి సవాలు పాడిన వైసిపి వర్గానికి చెందిన వెంకటేష్‌ను కొట్టి, మార్కెట్‌లోని క్యాషియర్ రాముడు ఉన్న మాజీ మంత్రి జయరామ్ శిలాఫలకం పగలగొట్టడంతో మాను కింద పెద్దయ్య, ఈడిగ గంగాధర్ గ్రూపుల మధ్య వర్గానికి చెందిన ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఈడిగ గంగాధర్ గ్రామంలో మార్కెట్ నిర్వహించవద్దని, రైతులు సరుకు తీసుకురావద్దని చాటింపు వేయించారు. 'సర్పంచినా మేము దండోరా వేయించాలి. కాని నువ్వు ఎందుకు వేయిస్తావ్' అంటూ గొడవపడ్డారు. సాయంత్రం గంగాధర్ తమ గ్రూపుతో కలిసి కట్టెలు, రాళ్లు తీసుకొని మార్కెట్‌కు వచ్చి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఘర్షణ విషయం తెలుసుకున్న సిఐ హనుమంతప్ప సిబ్బందితో కలిసి బిల్లేకల్లు మార్కెట్ దగ్గరకు వచ్చారు. ఘర్షణ పడుతున్న ఇరు గ్రూపులను అదుపు చేస్తుండగా వారిపై కూడా రాళ్లు రువ్వారు. ఈ దాడుల్లో సిఐ హనుమంతప్ప తలకు గాయమైంది. ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పత్తికొండ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామంలో గొడవలు జరగకుండా పికెటింగ్ ఏర్పాటు చేసి, కూరగాయల మార్కెట్‌ను కూడా బంద్ చేయిస్తామని తెలిపారు. ఘర్షణలో రంగనాయకులు కాళ్లు విరిగింది. లక్ష్మన్నకు చేయి విరిగింది. 108 అంబులెన్స్‌లో ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న పోలీసు

చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

వైసిపి నాయకునిపై టిడిపి నాయకుల దాడి

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం టిడిపి నాయకులు మేకల రంగస్వామి, మేకల లక్ష్మీనారాయణలు పొలం దగ్గర కాపు కాచి రాళ్లు, కర్రలతో వైసిపి నాయకులు పెద్దయ్యపై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకొన్న వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక ఫోన్ ద్వారా మల్కాపురం పెద్దయ్యను పరామర్శించి, అండగా ఉంటామని తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ బీఆర్.బసిరెడ్డి కర్నూలు ప్రభుత్వాస్పత్రికి వెళ్లి పెద్దయ్యను పరామర్శించారు. ఎమ్మిగనూరు మండలంలో జరుగుతున్న వరుస దాడులను ఖండించారు. మంగళవారం పరమాన్‌దొడ్డిలోను, మల్కాపురంలోను జరిగిన రాజకీయ దాడులను తీవ్రంగా ఖండించారు. వివిధ గ్రామాల సర్పంచులు కోటేకల్ లక్ష్మన్న, కడివెళ్ల రంగస్వామి, మల్కాపురం దేవేంద్ర రెడ్డి, దేవిబెట్ట వెంకటరామిరెడ్డి, నాగలాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు.

పెద్దయ్యను పరామర్శిస్తున్న బసిరెడ్డి

వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు

ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ప్రజాశక్తి-ఆదోని

వర్షాలు బాగా కురవాలని మండలంలో పెద్దహరివాణం గ్రామంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా వర్షాలు కురవపోవడంతో వేసిన పంటలు వాడుముఖం పట్టి కరువుఛాయలు అలుముకున్నాయి. సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో ఏం చేయాలో తోచక రైతులు ఆకాశం వైపు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. తమ గ్రామంతో పాటు రాష్ట్ర మొత్తం వర్షం కురవాలని ముస్లింలు శుక్రవారం పత్తి పొలంలో ఓ రైతు పంట భూమిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాబ్, గనిసాబ్, షకూర్ హల్ల, కబర్దిన్, బర్కతుల్లా, సుభాన్, ఆరిఫ్, అబ్బు, గఫూర్, మౌలా, మహబూబ్ పాషా పాల్గొన్నారు.

'సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలో వలసల నుంచి విద్యార్థులను పూర్తిగా పాఠశాలల వైపు మళ్లించాలంటే గోనెగండ్లలో బాలుర బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దండు ఖాజా కోరారు. శుక్రవారం గోనెగండ్లలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పవన్ తేజ, కార్యదర్శిగా రంగస్వామితో పాటు మరో పదిమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కెవిపిఎస్ నాయకులు కరుణాకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు హుసేని, వినయ్, రియాజ్, నరేంద్ర, అరవింద, ఓంకార్ పాల్గొన్నారు.

కమిటీ సభ్యులతో నాయకులు

రామచంద్రారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ సుజాతమ్మ

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని చిగిలి మాజీ సర్పంచి, మాజీ ఎంపిటిసి రామచంద్రారెడ్డి మృతి టిడిపికి తీరని లోటని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు వీరభద్ర గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కర్నూలులోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని తెలిపారు. రామచంద్రా రెడ్డి టిడిపికి ఎనలేని సేవలందించి, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, అలాంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరమని చెప్పారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

వేసి నివాళులర్పిస్తున్న కోట్ల సుజాతమ్మ

పని దినాలు పెంచి వలసలను నివారించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్

ప్రజాశక్తి - ఆదోని

ఉపాధి హామీ చట్టం కింద పని చేస్తున్న కూలీలకు పని దినాలు పెంచి వలసలను నివారించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవి శెట్టి ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్న గ్రామాల్లో పేదరికం నిర్మూలించాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసిందన్నారు. గ్రామాల్లో నివసిస్తున్న పేదలు పట్టణాలకు వలసలు వెళ్లకుండా నివారించాలన్నదే ఉపాధి హామీ చట్టం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం పని దినాలు పెంచక సరైన వేతనాలు ఇవ్వక రైతు కూలీలకు సరైన సమయానికి డబ్బులు పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులేమీ కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక నెలన్నర కావస్తున్నా ఇంతవరకు రైతు కూలీల అకౌంట్‌లో ఉపాధి డబ్బు జమ చేయలేదన్నారు.

హంద్రీనీవా కాలువలకు సాగునీరివ్వాలి

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆందోళన

ప్రజాశక్తి- దేవనకొండ

హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా మండలంలోని రైతులకు సాగునీరిచ్చి పంటలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసారావు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 86 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా ఉందని తెలిపారు. పంట కాలువల నిర్మాణం లేకపోవడంతో రైతులకు పూర్తిస్థాయిలో హంద్రీనీవా నీటికి నోచుకోలేని గ్రామాలు చాలా ఉన్నాయన్నారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు పంట కాలువల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వడ్డె రాజశేఖర్, రైతుసంఘం మండల అధ్యక్షులు నాగరాజు, నల్లచెల్లిమల శాఖ కార్యదర్శి బజారి, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ మండల నాయకులు రంగన్న, రంగస్వామి, నరసింహులు, చంటి, నరసింహులు, కోదండ, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల కుటుంబాలకు బీవీ పరామర్శ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని ఎర్రబాడు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన టిడిపి నాయకులు గొల్ల నాగేష్, బోయ లిక్కెన్న కుటుంబాలను ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన వేళ తాను అండగా ఉంటాని భరోసా కల్పించారు. టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, ఎర్రబాడు మౌల, శ్రీను, ఏసు, ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, బేతాళ బడేసా, అడ్వకేట్ చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మంత్రాలయం తహశీల్దార్‌గా రవి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం తహశీల్దార్‌గా ఎస్.రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ కార్యాలయం చేరుకున్న ఆయనకు డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గురురాజారావు, సీనియర్ అసిస్టెంట్ నూర్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ రామయ్య, విఆర్‌ఒలు భీమన్న గౌడ్, నరసప్పలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎన్నికల విధుల్లో భాగంగా మంత్రాలయం తహశీల్దార్‌గా వచ్చిన శ్రీధర్ మూర్తి అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. తుగ్గలి తహశీల్దార్‌గా పని చేసిన ఎస్.రవి ఎన్నికల విధుల్లో భాగంగా వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం జరిగిన బదిలీల్లో మంత్రాలయం తహశీల్దార్‌గా వచ్చినట్లు అధికారులు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు : సర్పంచి

ప్రజాశక్తి - కోసిగి

కోసిగి మేజర్ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా గ్రామాల్లో స్ప్రే చేస్తున్నట్లు సర్పంచి ఎస్.అయ్యమ్మ, పంచాయతీ ఇఒ తిరుమలేశ్వర్ రెడ్డి, మాణిక్య రాజు తెలిపారు. శుక్రవారం 1వ వార్డులో, రామక్క గుడి ఏరియాలో ఉన్న డ్రెయినేజీలో బయో ఫ్లెక్స్ మిక్స్చర్‌తో యాంటీ లార్వా లిక్విడ్ ద్వారా స్ప్రే చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఇంటి ముందు మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. రాజేష్, దుబ్బ ఈరన్న, థామస్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

పశువుల యజమానులకు రెండ్రోజులు సమయం

ప్రజాశక్తి - ఆదోని

రోడ్లపై వదిలిన ఆవులు, దూడలను రెండ్రోజుల్లోపు తమ ప్రదేశాలకు యజమానులు తీసుకెళ్లాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్లపై పశువులు విచ్చలవిడిగా తిరగడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంతోపాటు ప్రమాదాలు సంభవించే అవకాశముందన్నారు. పశువులు కూడా విషపు ఆహారం తిని రోగాల బారినపడే అవకాశముందని తెలిపారు. రాత్రివేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు దాడులు చేసే పరిస్థితి ఉందన్నారు. పశువుల యజమానులు స్పందించకపోతే పట్టణంలో ఉన్న గోశాలకు తరలిస్తామన్నారు.

తండ్రి సమాధి కట్టే విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - నందవరం

తండ్రి సమాధి కట్టే విషయంలో ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి వివరాల మేరకు... గొల్ల పెద్దయ్య, గొల్ల రంగస్వామి తండ్రి ఆంజనేయులు సమాధి కట్టే విషయంలో గొడవ పడ్డారు. ఈ ఘర్షణలో గొల్ల పెద్దయ్యకు గాయాలు కావడంతో స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గాయపడిన గొల్ల పెద్దయ్య

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 74/2023

BETWEEN:
M/S Shriram Chits India(P) Ltd, Kurnool-1, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT
-Vs-
T.Deepa and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. T. Deepa W/o B.Murali Krishna, R/o H.No:14/116A, Sai Baba Peta, Nandikotkur, Kurnool.
2. B.Murali Krishna, S/o B.ChinnaSwamy, R/o H.No:14/116A, Sai Baba Peta, Nandikotkur, Kurnool.
3. T. Naresh, S/o T. GopiNath, , R/o H.No:13/183 B17, Vijaya Nagar Colony, Kasapuram Road, Guntakal. W/as Mechanic-1, Mechanical Dept., South Central Railway, Guntakal Division, Guntakal.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.46,850/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 173/2021

BETWEEN:
M/S Shriram Chits India(P) Ltd, Kurnool-1, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT
-Vs-
N. Lakshmanna, and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. N. Lakshmanna, S/o N. Madanna, Hindu, aged about 48years, R/o H.No:5/122, Harijara Street, Vaddageri, Veldurthy, Kurnool,. W/as Bil Collector, Grama Panchayat, Veldurthy, Kurnool,.
2.Thota Balija. Upendra Reddy, S/o T. Rama Krishna Reddy, R/o H.No:10/121, Reddy Street, Veldurthy,. W/as Panchayat Securatary, Panchayat Raj Department, Veldurthy, Kurnool,.
3. Puttagosula. Sathish, S/o P. Ranganna, R/oH.No:15/104, SC Colony, Peapully, Kurnoo,. W/as Bill Collector, Grama Panchayat, Mandal PrajaParishad, Peapully, Kurnoo,.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,57,820/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావావిచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD O.S. No. 1137 of 2024

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law) & Authorized Officer, ...Plaintiff
And
B.Rafiq ...Defendant

To
B.Rafiq, S/o.B.Sahes Rasool, Aged about 59 Years, Occ: Business, R/o. H.No.80/80-131-92-1, Housing Board Colony, Abbas Nagar, Kurnool, A.P-518002.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 4,23,043-19ps to wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 19-08-2024.

In case of your failure to attend before the Court on 19-08-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

చాతుర్మాస్య దీక్షలో పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు చాతుర్మాస్య దీక్షను చేపట్టారు. శుక్రవారం స్థానిక శ్రీమఠంలో రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని మూల బృందావనాన్ని, వాదీంద్ర తీర్థుల బృందావనాన్ని, పూర్వపు పీఠాధిపతుల బృందావనాలను దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు. శ్రీమఠంలో కొనసాగుతున్న సాంప్రదాయాలను అనుసరించి 41 రోజుల పాటు గ్రామ సరిహద్దు దాటి వెళ్లకుండా దీక్షలో కొనసాగుతున్న పీఠాధిపతులు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ప్రవచనాల ద్వారా భక్తులకు వీనులవిందు కలిగించనున్నారు. దీక్షలో ఉన్న సమయంలో అత్యవసర పరిస్థితుల్లో సరిహద్దు దాటాల్సి వచ్చినా సూర్యాస్తమయంలోపు శ్రీమఠం చేరుకోవాల్సి ఉంటుంది. ఈ దీక్షలో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బాలగారు మఠం పీఠాధిపతులు శ్రీఅక్షోభ రామప్రియ తీర్థులు, సోస్లే వ్యాసరాజ మఠం జూనియర్ పీఠాధిపతులు శ్రీఅక్షోభ రామప్రియ తీర్థులు పాల్గొననున్నట్లు శ్రీమఠం అధికారులు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణం 19వ వార్డు మండిగిరి ఎస్సీ కాలనీ దుర్గమ్మ గుడి సమీపంలో నివాసముంటున్న ఎం.లక్ష్మీదేవి అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి 19వ వార్డు ఇన్‌ఛార్జీ శ్రీనివాస ఆచారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి మట్టి ఖర్చులకు ఆర్థిక సాయమదించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని టి.సోమలగూడూరు గ్రామం అంగన్వాడీ-3లో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుధావతి మాట్లాడారు. మొదటిగా పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపాలని తెలిపారు. తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యమని, తల్లి పాలు తాగడం వల్ల పిల్లలకు ఎటువంటి రోగాలు రావని చెప్పారు.

పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భూ విజ్ఞాన శాస్త్రవేత్త, జాతీయ త్రివర్ణ పతాక రూపకర్త, పింగళి వెంకయ్య జయంతి వేడుకలను కౌతాళం మండలంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష మాట్లాడారు. పింగళి వెంకయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఇలాంటి ఆదర్శమూర్తుల మార్గంలో వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, రాజు, ఈరన్న, విరుపాక్షి, భీమేష్, ఖాజా పీర్, శ్రీనివాసులు, శిరీష, ముంతాజ్, రామలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ పాల్గొన్నారు. **మంత్రాలయం:** ఎమ్మిగనూరు మండలం జాలవాడి ప్రాథమిక పాఠశాలలో పింగళి వెంకయ్య చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు విక్టోరియమ్మ, ఉపాధ్యాయులు శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పింగళి వెంకయ్య గురించి, గొప్పతనం గురించి వివరించారు.

కౌతాళంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది

పశుపోషణ యూనిట్లకు దరఖాస్తు

- ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ ఇద్రూస్ బాషా

ప్రజాశక్తి - దేవనకొండ

ఉపాధి హామీ చట్టం కింద గేదెలు, మేకలు, కోళ్ల పెంపకం కోసం 5 ఎకరాల్లోపు ఉన్న సన్న, చిన్నకార రైతులు పశు వైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ ఇద్రూస్ బాష తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. రెండు గేదెల యూనిట్ రూ.1.15 లక్షలు, నాలుగు గేదెలకు యూనిట్ రూ.1.85 లక్షలు, ఆరు గేదెల యూనిట్‌కు రూ.2.30 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 90 శాతం ఉపాధి కింద, లబ్ధిదారుని వాటా 10 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. 20 గొర్రెల, మేకల యూనిట్‌కు రూ.1.30లక్షలు, 50 మేకల యూనిట్‌కు రూ.2.30 లక్షలు, 100 కోళ్ల పెంపకం యూనిట్ రూ.87 వేలు, 200 కోళ్ల పెంపక యూనిట్‌కు రూ.1.32లక్షలు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుని వాటా 30 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఎస్సీ వర్గీకరణపై విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై జైభీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటాలు ఫలించాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అంతకుముందు ఆటోల ద్వారా, బైకుల ద్వారా ర్యాలీతో మంత్రాలయం చేరుకున్నారు. జై భీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ, నాయకులు రత్నం, అనిల్, మారెప్ప పాల్గొన్నారు.

మంత్రాలయం : కోసిగిలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు సామ్యేల్ మాదిగ, జిల్లా నాయకులు దుర్గప్ప మాదిగ, నాగరాజు మాదిగ, అధికార ప్రతినిధి నరసింహులు మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు లక్ష్మన్న, రాజారాం, ఎంఆర్‌పిఎస్ నాయకులు చిదానంద, ఉరుకుందప్ప, హనుమంతు, నరసయ్య, రాజు, ఉరుకుంద, రామాంజిని, హుసేని, ప్రకాష్, లింగమూర్తి, బసప్ప, నర్సప్ప, ఎల్లప్ప పాల్గొన్నారు.

మంత్రాలయం : పెద్దకడబూరులో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం చేసిన పోరాటాలు ఫలించాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడినట్లు గుర్తు చేశారు. అలాగే ఎంఆర్‌పిఎస్, టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు గుమ్మల లక్ష్మన్న, జంపన్న, ఎస్.శాంతి రాజు, టిడిపి నాయకులు బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నరసన్న, మంచోడి పెసలబండ రామన్న ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా వెళ్లి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రమాకాంత్ రెడ్డి స్వగృహానికి వెళ్లి అభినందనలు తెలిపారు.

మంత్రాలయం : కౌతాళం మండలం గుడికంబాలి గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జైభీమ్ వ్యవస్థాపకులు అవతారం మాట్లాడారు. కౌతాళం సర్పంచి పాల్ దినకర్, గుడికంబాలి ఎంపిటిసి హనుమయ్య, రవి, బాపురం జైపాల్, హాల్వి దేవపుత్ర, ఉసేని పాల్గొన్నారు.

నందవరం : ఎమ్మిగనూరు అంబేద్కర్ విగ్రహం ఎదుట, సోమప్ప సర్కిల్‌లో సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగ, నందవరం మండల నాయకులు పూల చింత పెద్దయ్య మాదిగ, బుదురు ప్రకాశం మాదిగ, హాలహర్వి గంధాలం ప్రభాకర్ మాదిగ, దావీదు మాదిగ, ముగతి నరసన్న మాదిగ, జయరాజు మాదిగ, ఎమ్మిగనూరు మండల నాయకులు గార్లదిన్నె పౌలు మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు దివాకర్ మాదిగ, ఎస్.ప్రకాష్ మాదిగ, ఎస్.ఈరన్న మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు ఎం.సుధాకర్ మాదిగ, ఎస్.తిమ్మరాజు మాదిగ, ఆరేకంటి భాస్కర్ మాదిగ, ఎల్ఐసి మధు మాదిగ, ఎల్లప్ప మాదిగ, దేవదాసు మాదిగ, కాంట్రాక్టు లెక్చరర్స్ నందవరం ప్రకాశ్ మాదిగ, రంగస్వామి మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, బాబు మాదిగ పాల్గొన్నారు.

మంత్రాలయంలో...

కౌతాళంలో...

ఎమ్మిగనూరులో...

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 229/2022

BETWEEN:
M/S Shriram Chits India(P) Ltd, Kurnool-1, Represented by its Legal and power of Attorney Holder. ... DISPUTANT
-Vs-
Patan Mahammed Rafi and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. Patan Mahammed Rafi, S/o Patan mahaboob Sab R/o.H.No:8-182, Cinema Geri, Peapuliy (Po & M), Kurnool (DT).
2. Patan Parida,W/o. PatanMahammed Rafi, R/o.H.No:8-182, CinemaGeri, Peapully (Po & M), Kurnool (DT).
3.Patan MahammedRasool,S/o. Patan Masthan Vali, R/o.H.No:8-182, Cinema Geri, Peapully (Po&M), Kurnool (DT).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.36,23,120/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 65/2023

BETWEEN:
M/S Shriram Chits India(P) Ltd, Kurnool-1, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT
-Vs-
K.Subramanyam and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. K.Subramanyam, S/o K.Teeganna, R/o H.No:77/182-A-3(1), APS Police Colony, Kallur Estate, Kurnool.
2. Uppara.Chintalaiah, S/o U.Thimmappa, R/o Q.No.10, APSWR Jr. College, Chinnatekur, Kallur, Kurnool. W/as Junior Lecturer/Botony, APSWR Jr. College (Boys), Chinnatekur, Kallur, Kurnool.
3. Uppara.ChandraSekhar, S/o U.Thimmappa, R/o I.G.Nagar, Veldurthy, Kurnool. W/as S.G.Teacher, M.P.P.School, Jagadurthy (V), Dhone.
4. K.Sahadevudu, S/o K.Theeganna, R/o H.No:51/959-A-42, SK.Complex, Opp:Vasavi Honda Showroom, Bellary Road, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.3,25,035/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL